మహాలక్ష్మి దేవాలయం బ్రహ్మోత్సవాలు

మల్కాజిగిరి, మార్చి 15: మహాలక్ష్మి దేవాలయం బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. శుక్రవారం అల్వాల్‌లోని మహాలక్ష్మి దేవాలయం 4వ వార్షికోత్సవంలో భాగంగా బ్రహ్మోత్సవాల్లో విశేష చండీ యాగం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సూర్యప్రకాశ్‌రెడ్డి, సుధాకర్, సుబ్రహ్మణ్యం, అర్జున్‌రావు, మనోజ్, రమేశ్, అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

స్వచ్ఛత వైపు ఒక్క అడుగు వేద్దాం..

స్వచ్ఛత వైపు ఒక్క అడుగు వేద్దామని ఏఎంహెచ్‌ఓ మంజుల అన్నారు. శుక్రవారం అల్వాల్ సర్కిల్‌లో పారిశుధ్య సిబ్బంది అధ్వర్యంలో 'స్వచ్ఛత వైపు ఒక్క అడుగు' వేద్దామంటూ సిబ్బంది ర్యాలీ నిర్వహించారు.కార్యక్రమంలో సిబ్బంది చిత్తారి రాజు,ఎస్ఎఫ్ఏలు వెంకటేష్, పురోషోత్తం, విష్ణు, భాస్కర్, గణేశ్, సతీస్, బాలు తదితరులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాలు కల్పిస్తాం

ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని వెంకటాపురం డివిజన్ సబితాకిశోర్ అన్నారు. శుక్రవారం సుభాష్‌నగర్‌లో రూ.20లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణపనులను కార్పొరేటర్ పరిశీలించారు. ఈఈ శ్రీకంటి, ఏఈ అరుణ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ వెంకటరావు, అనిల్‌కిశోర్, ప్రభాకర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎంఆర్ఐఈటీలో టెక్నికల్ ఫెస్ట్

మేడ్చల్, మార్చి 15 : సాంకేతిక సదస్సుల ద్వారా పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని మల్లారెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ(ఎంఆర్ఐఈటీ)ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్ అన్నారు. శుక్రవారం జాతీయస్థాయి టెక్నికల్ ఫెస్ట్ టెక్నోత్సవ్ 2024 ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు కేవలం పుస్తక పరిజ్ఞానంతో సరిపెట్టుకుంటే పోటీ ప్రపంచంలో ఉన్నత శిఖరాలు అధిరోహించలేరన్నారు. రెండ్రోజుల జాతీయ సదస్సును విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను ప్రారంభించారు. ఎంఆర్ఐటీ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసరావు, హెచ్‌వోడీలు, డీన్‌లు, విద్యార్థులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

- ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి
- బాబానగర్‌లో రూ.40 లక్షలతో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

బాబానగర్ కాలనీలో కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డితో కలిసి సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మల్లాపూర్, మార్చి 15 : ఉప్పల్ నియోజకవర్గంలోని ప్రతీ డివిజన్‌లో దశలవారీగా అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. అభివృద్ధి పనులలో భాగంగా ఆయన శుక్రవారం మల్లాపూర్ డివిజన్ పరిధిలోని బాబానగర్ కాలనీలో రూ.40లక్షల వ్యయంతో కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డితో కలిసి సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రతీ డివిజన్‌లో భూగర్భ డ్రైనేజీ,తాగునీరు, సీసీ రోడ్లు ఎలాంటి సమస్యలకు తావివ్వకుండా అధికారులతో మాట్లాడి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సదరు కాంట్రాక్టర్, ఇంజినీరింగ్ అధికారులను ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో డీఈ రూప, ఏఈ స్రవంతి, వర్క్ ఇన్‌స్పెక్టర్ భిక్షపతి, కాలనీవాసులు సూర్ణం శివ, జలగం శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి..

మల్లాపూర్, మార్చి 15 : మీర్‌పేట్ డివిజన్ ఎన్టీఆర్‌నగర్ అసోసియేషన్ సభ్యులు పలు సమస్యలపై శుక్రవారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. బస్తీలో బాల వికాస్ అనే సంస్థ వారు గతంలో వాటర్ ప్లాంట్ నిర్మించారు. ప్రస్తుతం ఆ ప్లాంట్ నిరుపయోగంగా ఉండటం వలన స్థలాన్ని కొంత మంది కబ్జా చేయడానికి పూనుకున్నారని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. ఆ స్థలంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసేందుకు అనుమతించాలని ఎమ్మెల్యేకు వారు వివరించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు.

ఉప్పల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా

చర్లపల్లి, మార్చి 15 : ఉప్పల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. చర్లపల్లి డివిజన్ పరిధిలోని వీఎన్ రెడ్డి కాలనీలో సుమారు రూ.30లక్షల నిధులతో చేపట్టనున్న సీవరేజీ పనులను జలమండలి డీజీఎం సతీశ్, ఏఈ రోహిత్‌తో కలిసి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు సప్పిడి శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శి లక్ష్మినారాయణ, కాలనీ నాయకులు బుచ్చిరెడ్డి, బాల్‌రాజు, వాసుదేవారెడ్డి, రాంచందర్, సూర్య భగవాన్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ

పోచారం మున్సిపాలిటీ కార్యాలయంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

మేడ్చల్/ఘట్‌కేసర్/శామీర్‌పేట, మార్చి 15 : మేడ్చల్ మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఎంపీపీ రజితారాజమల్లారెడ్డి ఆధ్వర్యంలో మేడ్చల్, గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ, మేడ్చల్ మండలానికి మంజూరైన 21 చెక్కులను పంపిణీ చేశారు.

ఘట్‌కేసర్‌లో..

ఘట్‌కేసర్‌లో 64 కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి శుక్రవారం పంపిణీ చేశారు. పోచారం 17, ఘట్‌కేసర్ 15, మండల గ్రామాల్లో 37 మందికి చెక్కులను అందజేశారు. పోచారం చైర్మన్ కొండల్‌రెడ్డి, ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, కమిషనర్ ఎండి సాబేర్‌అలీ, బీఆర్ఎస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

శామీర్‌పేటలో...

మూడుచింతలపల్లి మండలంలో 21 మంది కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే మల్లారెడ్డి అందజేశారు. బీఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి లక్ష్మారెడ్డి, ఎంపీపీ హారిక, వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ నాగరాజు, తాసీల్దార్ వెంకట నర్సింహారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

సేంద్రియ పద్ధతిలో తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి

యాద్గార్‌పల్లిలోని రైతులతో కలిసి పంట పొలాలను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

కీసర, మార్చి15: సేంద్రియ పద్ధతిలో వ్యవసాయం చేస్తే తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి వస్తుందని రాజేంద్రనగర్ రైతు శిక్షణ కేంద్రం ఏడీఏ దివ్యజ్యోతి తెలిపారు. కీసర మండలంలోని యాద్గార్‌పల్లిలోని రైతువేదికలో శుక్రవారం మండల రైతులకు సేంద్రియ వ్యవసాయంపై శిక్షణ నిర్వహించారు. ఏడీఏ దివ్యజ్యోతి మాట్లాడుతూ.. సేంద్రియ వ్యవసాయంలో ఆవుపేడ, సీలింద్ర నాశిని, ఆవు మూత్రం వల్ల వచ్చే ఔషధ గుణాల గురించి వివరించారు. వేస్టు డికంపోజర్, గార్బేజ్ ఎంజైమ్‌లను నేరుగా రైతువేదికలో రైతుల సమక్షంలో తయారు చేసే విధానాన్ని రైతులకు వివరించారు. పచ్చిరొట్టె ఎరువులో వేసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. వర్మికాంపోస్టును తక్కువ ఖర్చుతో సులువుగా తగిన లాభాలు పొందే అవకాశం ఉందన్నారు. ఏఓ హిమబిందు మాట్లాడుతూ.. కాండం తొలుచు పురుగు గురించి వివరించారు. పంట మార్పిడి, సరైన సమయంలో వరి నాటు వేయడం వలన కీటకాలను నివారించడానికి ఎంతో అవసరం ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఏఈఓ వందన, రైతులు కొండల్‌రెడ్డి, జూపల్లి కృష్ణ, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

క్రీడలు శారీరక దృఢత్వానికి దోహదం

పీర్జాదిగూడ, మార్చి15: క్రీడలతో శారీరక దృఢత్వం, మానసికోల్లాసం కలుగుతుందని తెలంగాణ స్పోర్ట్స్ ఫెడరేషన్ సెకరటరీ డాక్టర్ రామ్‌రెడ్డి అన్నారు. పర్వతాపూర్ అరోరా యూనివర్సిటీలో శుక్రవారం స్టూడెంట్ యాక్టివిటీ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అమ్రిన్ స్పోర్ట్స్ కార్నివల్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగాహజరై ప్రారంభించారు. క్రికెట్, కడడ్డీ, వాలీబాల్, క్యారమ్స్ తదితర క్రీడలు నిర్వహిస్తున్నారు. డాక్టర్స్ శ్రీలత, అజయ్ కుమార్, ఫిజికల్ డైరెక్టర్ అనిల్‌కుమార్, అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికలకు సర్వం సిద్ధం

- ఎన్నికల ప్రకటన వచ్చిన వెంటనే అమలు
- జిల్లా కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు
- 24/7 పర్యవేక్షణలో జిల్లాలో ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు

మేడ్చల్, మార్చి15(నమస్తే తెలంగాణ): పార్లమెంట్ ఎన్నికలకు జిల్లా యంత్రాంగం సర్వంసిద్ధం చేసింది.ఎన్నికల ప్రకటన వచ్చిన వెంటనే ఎన్నికల ప్రవర్తన నియమావళిని అమలు చేసేందుకు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో ఏర్పాట్లు పూర్తి చేశారు. త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికలకు పారదర్శకంగా స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించేలా జిల్లాలో అధికారులకు బాధ్యతలను జిల్లా కలెక్టర్ గౌతమ్ అప్పగించారు. ఎన్నికలకు సంబంధించిన సమస్యలు, ఫిర్యాదుల పరిష్కారానికి జిల్లా కలెక్టరేట్‌లో కంట్రోల్‌రూమ్, 24 గంటలు పనిచేసేలా జిల్లాలో ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేశారు. ఎన్నికల బాధ్యతలు అప్పగించిన అధికారుల సిబ్బందికి విధుల నిర్వహణపై అవగాహన కల్పించారు.

జిల్లాలో 24/7 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు

ఎన్నికల ప్రకటన వెలువడిన నాటి నుంచి ఎన్నికలు పూర్తయ్యే వరకు జిల్లాలో 24/7 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు విధులు నిర్వహించనున్నాయి. అక్రమంగా డబ్బు, మద్యం సరఫరా ప్రలోభాలు ఇవ్వడం లాంటి వాటిని ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు పకడ్బందీగా నియంత్రించనున్నాయి. జిల్లాలోని సమస్యాత్మక ప్రదేశాల్లో ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు పర్యవేక్షించనున్నాయి. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ప్రతి ఒక్కరికి సమానంగా వర్తింపజేసేలా విధులు నిర్వహించనున్నారు.

నిరంతరం కంట్రోల్ రూమ్ ఏర్పాటు

24గంటలు విధులు నిర్వహించేలా జిల్లా కలెక్టరేట్‌లో కంట్రోల్‌రూమ్‌ను ఏర్పాటు చేశారు. ఎన్నికల సమస్యలు ఫిర్యాదులు వస్తే ఎప్పటికప్పుడు కంట్రోల్‌రూమ్ ద్వారా, 'సి' విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదులు చేసుకునే అవకాశాన్ని ఎన్నికల కమిషన్ రూపొందించింది.

రూ.50వేలకు మించి నగదు రవాణా చేస్తే సీజ్

ఎన్నికల ప్రకటన వెలువడిన వెంటనే రూ.50వేలకు మించి ఎలాంటి ఆధారాలు లేకుండా రవాణా చేస్తే నగదును సీజ్ చేయనున్నారు. రవాణా చేస్తున్నప్పుడు ఎలాంటి ఆధారాలు లేనట్లయితే సీజ్ చేసి ట్రెజరీలో డిపాజిట్ చేయనున్నారు. రూ.10లక్షల వరకు ఆధారాలు లేకపోతే ఇన్‌కమ్ టాక్స్ వారికి సమాచారం అందించేలా చర్యలు తీసుకుంటారు. సీజ్ చేసిన నగదు వివరాలు జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ కమిటీలో వివరాలు నమోదు చేస్తారు. సీజ్ అయిన నగదును పొందేందుకు ఆధారాలు తీసుకువచ్చి గ్రీవెన్స్ కమిటీలో చూయించి నగదు పొందే అవకాశం కల్పించారు. జిల్లాలో ఎన్నికల సమయంలో వివిధ బృందాల వాహనాలకు జీపీఎస్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నారు. పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి జిల్లా యంత్రాంగం ఏర్పాట్లను పూర్తి చేసి సిద్ధమైంది.

ఆలోచించి ఓటేయండి : ఎంపీ అభ్యర్థి రాగిడి

సమావేశంలో మాట్లాడుతున్న మల్కాజిగిరి ఎంపీ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి

ఉప్పల్, మార్చి 15: కల్లబొల్లి మాటలు చెప్పేవారిని నమ్మి ప్రజలు మోసపోవద్దని బీఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి అన్నారు. ప్రతిపక్షాలు చెప్పే మాటలు నమ్మవద్దన్నారు. ఉప్పల్ హబ్సిగూడలో ఏర్పాటు చేసిన సమావేశంలో శుక్రవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితో కలిసి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..బీజేపీ ప్రభుత్వం కేంద్రంలో పదేండ్లు ఉండి,ఎన్నో పన్నులు విధించి ఎంతో ఇబ్బందులకు గురిచేసిందన్నారు. ఈ ఎంపీ ఎన్నికల్లో ఆలోచించి ఓటు వేయాలన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో బీఆర్ఎస్ సత్తాచాటిందని, అదేస్ఫూర్తిని ఎంపీ ఎన్నికల్లోనూ చూపించాలన్నారు. నన్ను ఆశీర్వాదించి, నాపై ఎంతో నమ్మకంతో మల్కాజిగిరి ఎంపీ టికెట్ కేటాయించడంపై కేసీఆర్, కేటీఆర్‌కు,పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నాకు తోడ్పాటు అందించి, టికెట్ రావడానికి కారణమైనవారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని చెప్పారు. ప్రజాప్రతినిధులు, నేతలు, కార్యకర్తలు బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకున్నారు.

మెజార్టీతో గెలిపించుకుంటాం: ఎమ్మెల్యే బండారి

ఎమ్మెల్యేగా నాకు అవకాశం ఇచ్చారు, ఎంపీగా రాగిడికి అవకాశం ఇవ్వడం అభినందనీయమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. నన్ను గెలిపించిన విధంగానే ఎంపీ అభ్యర్థిని గెలిపించాలన్నారు. కార్పొరేటర్లు పన్నాల దేవేందర్‌రెడ్డి, జెర్రిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్లు గంధం జ్యోత్స్నానాగేశ్వర్‌రావు, సాయిజెన్ శేఖర్, ప్రవీణ్, భాస్కర్, నేతలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేలను కలిసిన రాగిడి

మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థిగా ప్రకటించిన సందర్భంగా రాగిడి లక్ష్మారెడ్డి పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యేలను కలిశారు. మాజీ మంత్రి మల్లారెడ్డి, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద్, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి,ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలిశారు. గెలుపు కోసం తోడ్పాటు అందించాలని కోరారు.

శుభాకాంక్షలు

మాజీ సర్పంచ్ కారింగుల జ్యోతి శంకర్‌గౌడ్ వివాహ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం శంకర్‌గౌడ్ ఫామ్‌హౌజ్‌లో జవహర్‌నగర్ కార్పొరేషన్‌కు చెందిన అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర జంగయ్యయాదవ్, మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, సీనియర్ నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్, జవహర్‌నగర్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్‌యాదవ్, నాయకులు అనిల్‌కుమార్ ముదిరాజ్, అశోక్‌గుప్తా, దయాకర్‌చారి, సదానందం, ఈగ రాజు ముదిరాజ్, వీనయ్‌కుమార్, లక్ష్మణ్, ఐలయ్య, యాకచారి, వినయ్, యాదగిరి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.
-జవహర్‌నగర్, మార్చి 15

జాతీయ కమిషన్ చైర్మన్‌కు శుభాకాంక్షలు



షెడ్యూల్డ్ తెగల జాతీయ కమిషన్ చైర్మన్‌గా నూతనంగా నియామకమైన అంతర్‌సింగ్ ఆర్యను బంజారా మహిళా సొసైటీ, జీబీడబ్ల్యూఎస్ తరపున తెలుగు రాష్ట్రానికి చెందిన డాక్టర్ ఆనంద్ ఢిల్లో శుక్రవారం కలిసి అభినందనలు తెలిపారు. బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దేశమంతటా షెడ్యూల్డ్ తెగల ప్రజానీకం ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై చర్చించారు. *-ఉప్పల్, మార్చి 15*

హలీం విషయమై ఘర్షణ.. నలుగురిపై కేసు

ఘట్‌కేసర్,మార్చి15: హలీం కోసం జరిగిన ఘర్షణలో నలుగురి యువకులపై ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. ఘట్‌కేసర్ సీఐ సైదులు తెలిపిన వివరాల ప్రకారం.. ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని అవుశాపూర్‌లోని తీర్మార్ తెలుగు హోటల్‌కు వచ్చిన మణిదీప్, అఖిల్, అవినాష్, అనుదీప్ వచ్చి హలీం తీసుకొని అదనపు ప్లేట్ల కోసం హోటల్ నిర్వాహకుడితో ఘర్షణకు దిగి గాయపర్చారు. దీంతో హోటల్ నిర్వాహకుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

చైన్ స్నాచర్‌కు రెండేళ్ల జైలు

మేడ్చల్, మార్చి 15: చైన్‌స్నాచర్‌కు రెండేళ్ల జైలు శిక్ష విధిస్తూ మేడ్చల్ ప్రిన్సిపాల్ అసిస్టెంట్ సేషన్స్ జడ్జి కోర్టు న్యాయమూర్తి చెప్పారు. వివరాలు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కృష్ణమూర్తి కథనం ప్రకారం...పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కుత్బుల్‌పూర్ మండలం రాఘవేంద్రనగర్ కాలనీలో నివాసం ఉండే పల్నాటి అనురాధ 2002, జనవరి 19న ఉదయం 11:25 గంటల సమయంలో ఇంటి ముందు కూరగాయలు కొనుగోలు చేస్తుండగా.. బైక్‌పై వచ్చిన వ్యక్తి హిందీలో మాట్లాడి, కూరగాయలు బేరం చేసి, కొన్నాడు. తర్వాత బైక్ స్టార్ట్ చేసి అనురాధ మెడలో ఉన్న బంగారపు చైన్, పుస్తెల తాడు లాగే ప్రయత్నం చేశాడు. కిందపడిన ఆమెను కొద్ది దూరం లాక్కెళ్లాడు. బంగారపు చైన్, పుస్తెల తాడు తెగిపోయాయి. చైన్ అతడి చేతిలోకి వెళ్లిపోగా, పుస్తెల తాడు మెడలోనే ఉండిపోయింది. చైన్ చేతిలోకి రాగానే అతడు బైక్‌పై పారిపోయాడు. అనురాధ ఫిర్యాదు మేరకు పేట్‌బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు.సీఐ రాజు ఆధ్వర్యంలో దర్యాప్తు చేపట్టి, గుజరాత్‌కు చెందిన ఉమేశ్ గులబ్బానిని నిందితుడిగా గుర్తించారు. కోర్టులో చార్జీషీటు దాఖలు చేశా రు. ఈ కేసు శుక్రవారం తుది విచారణకు రాగా, న్యాయమూర్తి ఉమేశ్‌కు రెండేళ్ల 3నెలల జైలుశిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు.

మోసం చేసిన వ్యక్తికి జైలు, జరిమానా

మేడ్చల్, మార్చి 15 : కంపెనీని మోసం చేసి, నిధులను దుర్వినియోగం చేసిన వ్యక్తుల్లో ప్రధాన ముద్దాయికి జైలుశిక్ష, జరిమానా విధిస్తూ 9వ ఏఎంఎం కోర్టు న్యాయమూర్తి తీర్పు చెప్పారు. అసిస్టెంట్ పబ్లిక్‌పూర్ ప్రాసిక్యూటర్ విజయ్‌కుమార్ కథనం ప్రకారం.. బొల్లారంలో నివాసం ఉండే సతీశ్ మేడ్చల్ మండలం గౌడవెల్లిలో ఉన్న వాహనాల విడి భాగాలను తయారు చేసే రాజ్‌దీప్ ఆటో మోటీవ్స్ కంపెనీ జీఎంగా పని చేస్తున్నారు. ఆ కంపెనీలో అయాజ్ మహ్మద్‌ఖాన్ 2014లో విధుల్లో చేరాడు. రిటైల్ ఔట్‌లెట్‌లో ఇన్‌చార్జిగా పని చేస్తూ వినియోగదారులకు విడిభాగాలను విక్రయించేవాడు. సతీశ్ ఒకరోజు ఆకస్మికంగా ఔట్‌లెట్‌ను తనిఖీ చేయగా, స్టాక్‌లో తేడా ఉన్నట్టు గుర్తించి ఇదేమిటని ప్రశ్నించాడు. దీంతో కంపెనీ వినియోగదారులకు విడిభాగాలను విక్రయించానని, వారి నుంచి డబ్బులు రావాల్సి ఉందని సమాధానం ఇచ్చాడు.అంతేగాకుండా అయాజ్ మహ్మద్ ఖాన్ సోదరుడు జునైత్‌ఖాన్ నుంచి రూ.4,67,079కు అండర్ టేకింగ్ లెటర్ తీసుకున్నాడు. అలాగే రికార్డులో తనిఖీలో వినియోగదారుల నుంచి రూ.5,68,468 తీసుకొని, కంపెనీకి చెల్లించకుండా సొంతానికి వాడుకున్నట్టు తేలింది. జీఎం సతీశ్ ఫిర్యాదు మేరకు మేడ్చల్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై కిశోర్ దర్యాప్తు చేపట్టి, అయాజ్ మహ్మద్‌ఖాన్‌పై కోర్టులో చార్జీషీటు దాఖలు చేశాడు. కేసు తుది విచారణకు అనంతరం డబ్బులను దుర్వినియోగం చేసినట్టు తేలింది. దీంతో న్యాయమూర్తి అయాజ్‌కు ఏడాది జైలుశిక్ష, రూ.2వేల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు.

కృషి, పట్టుదల ఉంటే లక్ష్యాలను చేరుకోవచ్చు

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

విద్యార్థులతో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తదితరులు

నేరేడ్‌మెట్, మార్చి 15: కృషి పట్టుదల ఉంటే లక్ష్యాలను చేరుకోవచ్చని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం నేరేడ్‌మెట్ మహబోధి ఫంక్షన్‌హాల్లో కేంద్రం క్రీడా,యువజన మంత్రిత్వశాఖలోని నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ ఆధ్వర్యంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా స్థాయి నైబర్‌హుడ్ యూత్ పార్లమెంట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. జీవితంలో ఉన్నత స్థానాలు చేరుకోవాలంటే స్థిరమైన ఆలోచనలు, కృషి, పట్టుదల, దీక్షతో ముందుకెళ్లాలని తెలిపారు. ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు ఎలాంటి అవకాశాలు వచ్చినా సద్వినియోగపర్చుకోవాలన్నారు. అనంతరం పలువురికి ఎన్‌వైకేఎస్ సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మీనా ఉపేందర్ రెడ్డి, నెహ్రూయువ కేంద్ర సంఘటన్ రాష్ట్ర అధ్యక్షుడు యేసయ్య, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యువత క్రీడల అధికారి బలరాంరావు, ఆర్గనైజర్ చిందం శ్రీనివాస్, నందప్రసాద్, డిగ్రీ కళశాల ప్రిన్సిపాల్ శైలజ, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మయ్య, బీఆర్ఎస్ పార్టీ నాయకులు రావుల అంజయ్య, జీకే హన్మంతరావు, ఉపేందర్‌రెడ్డి, శోభ, రమాదేవి, ప్రమీల,యువకులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడిని గెలిపిస్తాం..

మల్కాజిగిరి, మార్చి 15: బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపిస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం బోయిన్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగదీష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ అదృశ్యం

లక్ష్మన్న(ఫైల్)

నేరేడ్‌మెట్, మార్చి 15: ఆటో డ్రైవర్ అదృశ్యమైన సంఘటన నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. నేరేడ్‌మెట్ ఎస్సై చంద్రశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం.. సైనిక్‌పురి వివేకానందపురంలో నివాసం ఉంటున్న లక్ష్మన్న(40)వృత్తిరీత్యా ఆటో డ్రైవర్‌గా పని చేసుకుంటూ జీవనోపాది పొందుతున్నాడు. అయితే ఈనెల 13న మధ్యాహ్నం భార్యాభర్తలు గొడవపడ్డారు. దీంతో బయటికి వెళ్లిన భర్త ఈరోజు వరకు తిరిగి ఇంటికి చేరుకోలేదు.అంతట వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో కుటుంబ సభ్యులు నేరేడ్‌మెట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మల్లన్న దేవాలయానికి విరాళం

శామీర్‌పేట, మార్చి15:తూంకుంట మున్సిపాలిటీ కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న మల్లన్న ఆలయానికి దాతలు విరాళాలు అందజేస్తున్నారు. తూంకుంట మున్సిపాలిటీ చైర్మన్ కారంగుల రాజేశ్వర్‌రావుతో కలిసి తూంకుంట మున్సిపాలిటీ మాజీ వార్డు సభ్యుడు భరత్‌సింగ్ రూ.1 లక్షను కమిటీ సభ్యులకు అందజేశారు.అదేవిధంగా మున్సిపాలిటీ పరిధిలోని యంసాని రాంచంద్రయ్య రూ.లక్షా50వేలు, యంసాని ప్రభాకర్ రూ.21 వేలు, పి.సురేశ్‌బాబు రూ.51వేలు, ఎస్ఎన్ఆర్ పుష్ప అధినేత సాదా నర్సింహారెడ్డి రూ.4లక్షలు, మొగుళ్ల వంశీ రూ.25వేలు, ఉదయగిరి వీరరాజు గుప్తా రూ.2లక్షలు, రామరాజు రూ.21వేలు విరాళంగా అందజేశారు. ఆలయ నిర్మాణ పనులకు ముందుకు వచ్చి సహకరించిన దాతలకు సంఘం సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

న్యూట్రిషన్ కిట్ల పంపిణీ

ఘట్‌కేసర్,మార్చి15: బాలింతలు, పిల్లల తల్లిదండ్రులు దాదాపు 400 మంది మహిళలకు బీజేపీ ఆధ్వర్యంలో రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్ న్యూట్రిషన్ కిట్లను శుక్రవారం పంపిణీ చేశారు. పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బీజేపీ సీనియర్ నాయకుడు నానావత్ బిక్కూనాయక్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో పోచారం మున్సిపాలిటీ వైస్ చైర్మన్ రెడ్యానాయక్, ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, కౌన్సిలర్ మహేశ్, బీజేపీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి

శామీర్‌పేట, మార్చి 15: ఉత్తమ ఫలితాలు సాధించాలంటే ప్రణాళికాబద్ధంగా విద్యార్థులు శ్రద్ధగా చదువుకోవాలని బండి రాఘవరెడ్డి మెమోరియల్‌ట్రస్ట్ సభ్యులు బండి రాంరెడ్డి అన్నారు. అలియాబాద్ జడ్పీహెచ్ఎస్‌లో 10వ తరగతి విద్యార్థులకు శుక్రవారం పరీక్ష సమగ్రిని అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు గోపాల్ తదితరులు పాల్గొన్నారు

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

బోడుప్పల్,మార్చి15:బోడుప్పల్ 21వ డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తున్నామని కార్పొరేటర్ బుక్యా సుమన్‌నాయక్ అన్నారు. డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో శుక్రవారం రూ.43లక్షల నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అదేవిధంగా 28వ డివిజన్ పరిధిలో రూ.28లక్షలతో నిర్మించనున్న సీసీరోడ్డు పనులకు స్థానిక కార్పొరేటర్ చీరాల నర్సింహ శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎలుగొండయ్య, ధర్మా నాయక్, నరేందర్‌రెడ్డి, విజయలక్ష్మి, సునీల్, అఖిల్, పరుశురాంలు, పాండు, చంద్రం, దిలీప్ రెడ్డి, సత్యంరెడ్డి, సంతోశ్ పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదు...

బోడుప్పల్ నగరపాలక సంస్థ పరిధి చెంగిచర్లలో శుక్రవారం సీపీఐ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టినట్లు మండల కార్యదర్శి రచ్చ కిషన్ తెలిపారు. వివిధ సెక్టార్‌లలో పనిచేస్తున్న ఉద్యోగులు, అసంఘటిత కార్మికులు స్వచ్ఛందంగా సభ్యత్వం తీసుకున్నారని వెల్లడించారు. సీహెచ్ మాధవి, మహలక్ష్మి, నాగమణి, స్వరూప, వరలక్ష్మి,సుజాత, కమలమ్మ పాల్గొన్నారు.

ప్రధాని మోదీ రోడ్‌షో ప్రశాంతం

మల్కాజిగిరి, మార్చి 15: మల్కాజిగిరిలో ప్రధాని మోదీ రోడ్‌షో ప్రశాంతంగా ముగిసింది. శుక్రవారం రోడ్‌షో మిర్జాలగూడలో 6:20గంటలకు ప్రారంభమైంది. అక్కడి నుంచి 7గంటలకు మల్కాజిగిరి చౌరస్తాకు చేరుకున్నది. ప్రధాని మోదీ రోడ్‌షోలో ప్రత్యేక వాహనంపై రోడ్డుకు ఇరుపక్కలనున్న ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. అక్కడి నుంచి ప్రత్యేక వాహనం ఎక్కి వెళ్లారు. మోదీ రోడ్ షోకు రాచకొండ సీపీ డాక్టర్ తరుణ్ జోషి, డీసీపీ ప్రద్మజా రెడ్డి, ఏసీపీ చక్రమాణి, పోలీసులతోపాటు ప్రత్యేక ఎస్‌పీజీ, రోప్ టీం, ప్రత్యేక బలగాలు బందోబస్తు నిర్వహించాయి. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషర్ రెడ్డి, మాజీ మంత్రి ఈటల రాజేందర్, మాజీ ఎమ్మెల్సీ రామచందర్, ఎమ్మెల్యే చింతల రామచందర్, కార్పొటర్లు శ్రవణ్, సునీత, ధనరాజ్, నాగరాజు, ప్రీతం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అరెస్టులు సరికాదు

చర్లపల్లి, మార్చి15 :బీజేపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాని మోదీ మల్కాజిగిరికి వస్తున్న సందర్భంగా వివిధ పార్టీల నాయకులు, యువజన సంఘాల నాయకులను అరెస్టు చేయడం సరికాదని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వీఎస్.బోస్, ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మేంద్ర, ఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్ వేర్వేరుగా పేర్కొన్నారు. సీపీఎం నాయకులు కృపాకర్, సాయిలు పాల్గొన్నారు.

ముగిసిన మోదీరోడ్ షో

నేరేడ్‌మెట్, మార్చి 15: ప్రధాని మోదీ మల్కాజిగిరి పార్లమెంట్‌లో రోడ్‌షో నిర్వహించారు. వచ్చే ఎన్నికల దృష్ట్యా మిర్జాలగూడ నుంచి మల్కాజిగిరి వరకు ర్యాలీ చేపట్టారు. ఈ రోడ్‌షోలో ప్రధానితో పాటు ఐదు నియోజకవర్గాల అభ్యర్థులు ఉన్నారు. మల్కాజిగిరి, హైదరాబాద్, సికింద్రాబాద్, చేవెళ్ల, భువనగిరి, అభ్యర్థులతో మోదీ రోడ్ షో నిర్వహించారు. ప్రచార ర్యాలీలో ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. ఈ రోడ్ షోకు భారీగా బీజేపీ శ్రేణులు, కార్యకర్తలు, ప్రజలు పోటెత్తారు. జై మోదీ, అంటూ నినాదాలు చేశారు. ఈ నేపథ్యంలో పోలీసులు పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు. మోదీ రోడ్‌షో మార్గాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత చర్యలు పోలీసులు చేపట్టారు.

రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలు

శామీర్‌పేట, మార్చి 15 : రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలయ్యాయి. ఈ సంఘటన జీనోమ్‌వ్యాలీ పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటుచేసుకున్నది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. హెచ్ఎండీఏ వాటర్ ట్యాంకర్ రాజీవ్ రహదారిపై మొక్కలకు నీళ్లు పోస్తుంది. అదే సమయంలో ఆర్టీసీ బస్సు దుబ్బాక నుంచి హైదరాబాద్ వైపునకు వస్తున్నది. మార్గమధ్యలో లాల్‌గడి మలక్‌పేట పరిధిలోని ట్రక్ లే బై వద్ద ప్రమాదవశాత్తు బస్సు నీళ్ల ట్యాంకర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ట్యాంకర్ డ్రైవర్, ఆర్టీసీ బస్సు డ్రైవర్‌తోపాటు మరో నలుగురు ప్రయాణికులకు గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో ప్రస్తుతం ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పంచనామా నిర్వహించి కేసు నమోదు చేశారు.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT: KARIMNAGAR
ARB No. 385 OF 2022
Between:
M/s. Margadarsi Chit fund Private Limited., Ramagundam. ...Disputant
AND
K.Kiran Kumar & Others ...Opponents
NOTICE
To
O-5 VELPULA KUMARA SWAMY, S/o. MARAIAH, H.No. 2-19-59/1, Seetharam Colony, Kalyanipuri Uppal, Hyderabad.
Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above Dispute is posted on **18-04-2024** for your appearance.On that day you have to appear in person at **10:30 am** before The Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.
Sd/- DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR KARIMNAGAR